మచ్చైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మత్తుపదార్థ రహిత సమాజమే మనందరి లక్ష్యం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 228 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 15 ఆగస్టు 2025

## ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి

# గర్వకారణం

- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మిగతా2లో...

## వర్షాలపై అప్రమత్తంగా

# ఉండండి

- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి




**హైదరాబాద్,ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర

# తిరగరాశాం

- కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం



**అమరావతి,ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు మిగతా2లో...




## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ

## ఇవిఎంలను తెచ్చిందే

# రాజీవ్ గాంధీ

- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**హైదరాబాద్, 14(పిసిడబ్ల్యు న్యూస్):** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని మిగతా2లో...




## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

- భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు

## ఎన్నికల సంఘానికి

# గట్టి దెబ్బ

- తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** ఓట్ల తొలగింపుపై తాము ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని వాదించిన భారత ఎన్నికల సంఘానికి(ఈసీ) సుప్రీం బుధవారం గట్టి కౌంటర్ ఇచ్చింది. బీహార్‌లో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను కారణాలు పేర్కొంటూ ఆగస్టు 19లోగా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈసీని ఆదేశించింది.ప్రతి ఓటరుకు అందుబా టులో ఉండేందుకు వీలుగా ఈ 65 లక్షల పేర్ల జాబితాను ముద్రించాలని కూడా ధర్మాసనం ఈసీని ఆదేశించింది. ఈసీ తప్పిదం వల్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో కోల్పోయిన వారు ఆధార్ కార్డుల కాపీని జతచేసి తమ క్లెయిమ్‌లు సమర్పిం చవచ్చని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

## మైనస్‌లోకి తెలంగాణ

# ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



**హైదరాబాద్, 14(పిసిడబ్ల్యు న్యూస్):** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు– దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని మిగతా2లో...





## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పంధం

**హైదరాబాద్, 14(పిసిడబ్ల్యు న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, తెలంగాణ పోలీసు మిగతా2లో...

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

- అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




**నాగపూర్, 14(పిసిడబ్ల్యు న్యూస్):** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని మిగతా2లో...

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)


జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి



**శ్రీనగర్: ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లింగంజ్ భేటీ



**హైదరాబాద్,ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి పేజీ తరువాయి)



శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా యని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతు న్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత



**● భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు ● సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

**శ్రీనగర్: ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదల తో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# మత్తుపదార్థ రహిత సమాజమే మనందరి లక్ష్యం




## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** మత్తు పదార్థ రహిత సమాజం కొసం అందరం సమిష్టిగా పని చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్ గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకై విద్యా సంస్థల పరిసరాలతో పాటు, నిర్మానుష్య ప్రదేశాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాల్సి వుంటుందని ముఖ్యంగా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఈ సిగిరెటు వినియోగంపై నిషేధం అమలులో వున్నందున ఈ సిగిరేట్ల వినియోగంపై పోలీసులు నిఘా పెట్టాలని, గంజాయి కేసుల్లో అధికారులు ప్రధాన నిందితుల అరెస్టుకై ప్రత్యేక చోరవ చూపాల్సి వుంటుందని నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగ స్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడం సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మద్యం దుకాణాల్లో తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోనే విధంగా మద్యం దుకాణాల యజమానులను అదేశించాలని చోరీ కేసులకు సంబంధించి ప్రస్తుతం పరారీలో వున్న నిందితులను పట్టు కునేందుకు సిసిఎస్ పోలీస్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై సిపి మాట్లాడుతూ ప్రతి స్టేషన్ లోని మహిళా పోలీస్ అధికారులను పోలీస్ స్టేషన్ సంబంధించి అన్ని రకాల విధుల్లోను వారిని వినియోగించుకోవాల్సి వుంటుందని ముఖ్యంగా సిబ్బంది యోగ క్షేమాల పట్ల అధికారులు దృష్టి సారించాలని వారికి ఎద్కైన వ్యక్తి గత లేదా శాఖ పరమైన సమస్య వుంటే సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని సిపి సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, వరంగల్, జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్ నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# క్రెడిట్ కార్డ్‌ల ద్వారా డబ్బులు ఇప్పిస్తానంటూ లక్షల్లో డబ్బు స్వాహా

## ఏసీపీ హన్మకొండ నరసింహ రావు




**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** క్రెడిట్ కార్డ్ ల ద్వారా కమిషన్ తీసుకోకుండా డబ్బులు ఇప్పిస్తాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బు స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు బుదవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు తాను ట్రాన్సక్షన్ కి ఉపయోగించిన హెచ్ పి కంప్యుటర్ మానిటర్, డెల్ సిపియు, హెచ్ డి ఎఫ్ సి స్వయిపింగ్ మిషన్ మరియు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి పి. నరసింహ రావు వివరాలను వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన నిందితుడు నేరెళ్ళ అరుణ్ తండ్రి: సదానందం (31) అను అతడు 2023 వ సంవత్సరంలో హన్మకొండ లోని రాయపుర భద్రకాళి డిజిటల్ సేవ షాప్ పెట్టి షాపులో ఆన్లైన్ అప్లికేషన్స్ చేసేవాడు తరువాత ఇన్స్టాముద్ర ఆప్ కి మరియు శాద్వాల్ పే ఆప్ కి ఫీజు కట్టి డిస్ట్రిబ్యుటర్ ఐ డి తీసుకొని తన దగ్గరికి నగదు డబ్బు అవసరం నిమిత్తం వచ్చే కస్టమర్ల క్రెడిట్ కార్డు స్వైప్ చేసి వారికి డబ్బులు ఇచ్చేవాడు దానికిగాను వీసా కార్డ్ కి 1.8 %, మాస్టర్ కార్డ్ కి 2.6 %, బిజినెస్ కార్డ్ కి 4 %, రూపే కార్డ్ కి 1.8 % వారిగా డబ్బులు తీసుకునేవాడు. తన దగ్గరికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లను తన వ్యాలెట్ లో యాడ్ చేసుకొని వారి క్రెడిట్ కార్డులలో బ్యాలెన్స్ ఉంటె వారికి ఫోన్ చేసి తాను వేరే పేమెంట్ చేసేది ఉంది అని చెప్పి వారి కార్డులు స్వైప్ చేసి వారికి ఎటువంటి చార్జెస్ లేకుండా తానే వారి క్రెడిట్ కార్డుల బిల్లులు కడతానని వారిని మోస పూరితమైన మాటలు చెప్పి నమ్మించి కార్డులు స్వైప్ చేసిన తరువాత వేరే కస్టమర్ల కార్డులు పేమెంట్ చేసి దానికి 4 % వరకు చార్జ్ తీసుకొని లాభ పడేవాడు తరువాత తన బ్యాంకు ఎకౌంట్ హెూల్డ్ అయ్యినది రెండు రోజుల తరువాత ఎటువంటి కమిషన్ లేకుండా వారికి ఇస్తాను అని నమ్మించి కొన్ని రోజుల తరువాత వాళ్ళ క్రెడిట్ కార్డ్ బిల్లులు కూడా తానే కట్టేవాడు. ఒక సంవత్సరంనర పాటు వారికి నమ్మకంగా ఉంటూ వారి క్రెడిట్ కార్డ్ బిల్లులు కట్టుతు మరియు క్రెడిట్ కార్డులు స్వైప్ చేస్తూ ఆలా బాధితుల డబ్బుల నుండి తన క్రాప్ లోన్, తన అప్పులు కట్టి తన కుటుంబ సభ్యులకు కూడా డబ్బులు అడ్జస్ట్మెంట్ చేస్తూ కస్టమర్ల క్రెడిట్ కార్డుల నుండి సుమారుగా 28 లక్షల రుపాయలు వాడుకున్నాడు. కస్టమర్లు తరుచు ఫోన్ చేయడంతో వారికి రేపు మాపు అంటూ దాటవేస్తూ వచ్చాడు. ఆ తరువాత తనవల్ల కాక పోవడంతో కొన్ని రోజులు ఎటైన వెళ్లిపోతే కస్టమర్లు మరచిపోతారు అనుకోని తను వేసుకున్న పథకం ప్రకారం తన షాప్ క్లోజ్ చేసి వెళ్లి ఇన్ని రోజులు విజయ వాడలో ఉన్నాడు. గురువారం తన షాప్ వద్దకు వచ్చి, షాప్ ఖాళీ చేస్తుండగ పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని, విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు నిందితులను పట్టుకొవడం లో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

# మల్లంపల్లిలో మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం




**ములుగు, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో మల్లంపల్లికి వచ్చిన సందర్భంగా, టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు, మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ గారితో కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి బడే నాగజ్యోతి గారు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వివరించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో ముచ్చటించారు. కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, వేములపల్లి బిక్షపతి, మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి, మద్దెనవేయిన రాములు, యాకూబ్, మాజీ ఎంపీటీసీ విష్ణు, మాచర్ల ప్రభాకర్, జన్ను శ్రీనివాస్, సీనియర్ నాయకులు బతోజు ద్రోణాచార్య, భూక్య జంపన్న, సంతోష్, చోటేమియా, ఇటుకల నరహరి, చితి రెడ్డి మల్లారెడ్డి, చితి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూక్య దేవేందర్, పోరిక విజయరామ్ నాయక్, ఆకుతోట చంద్రమౌళి, ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య, గడ్డమీది భాస్కర్, ఇరుప విజయ, చెన్న విజయ్, కొడారి మహేందర్, గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్ ఎదుట డిఇఒ జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మ దగ్ధం



**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిని ఎంఈఓ ల సమావేశంలో దూషించదాన్ని నిరసిస్తూ తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రం లోని వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట డిఇఒ దిష్టి బొమ్మ తగులబెట్టి ఆయన మాట్లాడారు. డిఇఒ పై సమగ్ర విచారణ జరిపి ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డిఇఒ జ్ఞానేశ్వర్ నోటి దురుసు ప్రవర్తనతో ఎవ్వరిని లెక్క చేయకుండా, ఏ ఎం ఓ, సుజన్ తేజ్ ను దుర్భాష లాడిన వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. జ్ఞానేశ్వర్ తన అధికారిక కార్యాలయాన్ని పక్కన పెట్టి, ఇంటినే ఆఫీసుగా మార్చుకుని అధికారిక పనులు చేయడమే కాకుండా ఉపాధ్యాయులకు సంబంధించిన ఫైల్స్ పరిష్కారంలో అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. డిగ్రీ బి.కాం క్యాడిడేట్, డీఎస్సీ పోటీ పరీక్షలు రాయకుండా, కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందిన ఎ డి పోస్ట్ గా విధులకు వరంగల్ జిల్లాకు వచ్చారని, డీఈవో జ్ఞానేశ్వర్ కు అర్హత లేని అసమర్థత ఉన్న వ్యక్తి ఉపాధ్యాయుడి విలువలు ఏమి తెలుస్తుందని విమర్శించారు. డీఈఓ పై ఉన్నతాధికారులు, కలెక్టర్ డి ఎస్ సి కమిషనర్ నవీన్ నికోలస్ వెంటనే చర్యలు చేపట్టి పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో డిఇఒ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు రామంచ శ్రీను, సిటీ ప్రెసిడెంట్ నాగారం మని తేజ, బన్నీ, రోహిత్, అనిల్, రాకేష్, శ్రీశాంత్, మణికంఠ, సందీప్, వంశీ, భరత్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పట్టిష్ట చర్యలు తీసుకోవాలి



● రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హనుమకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్ప పీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయం లో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్య మంత్రి ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తం గా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తి స్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పని చేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్ట, వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, కె నారాయణ, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా పడి విద్యార్థి దుర్మరణం...

## - మన్నెంపల్లి శివారులో ఘటన.

## - బాలుని మృతి పై ఎమ్మెల్యే దిగ్బ్రాంతి.

**తిమ్మాపూర్,ఆగస్టు14(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో ఆటో బోల్తా పడి నాంపల్లి హర్షవర్ధన్ అనే విద్యార్థి దుర్మరణం చెందాడు. మన్నెంపల్లి గ్రామానికి చెందిన సుమారు 12 మంది విద్యార్థులు ప్రతిరోజు ఈ ఆటోలో తిమ్మాపూర్ లోని శ్రీరామ విద్యాలయానికి వెళుతుంటారు. మాపటి బడి అనంతరం విద్యార్థులంతా ఆ ఆటలో తిరుగు ప్రయాణమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ మార్గంలో రోడ్లు దెబ్బ తినడంవల్ల గుంతలు ఏర్పడ్డాయి. మన్నెంపల్లి శివారులో విద్యార్థులతో వస్తున్న ఆటో బోల్తా పడిన ఘటనలో హర్షవర్ధన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా, పలువురు విద్యార్థులు గాయపడ్డారు. మృతి చెందిన బాలుడు నాలుగవ తరగతి చదువుతున్నాడు. హర్షవర్ధన్ మరణ వార్తతో మన్నెంపెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాదు నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే నేరుగా కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు వెళ్లి మార్చురీలో పోస్టుమార్టం కోసం ఉంచిన హర్షవర్ధన్ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు తో కలిసి పరిశీలించారు. అనంతరం వృత్తిని కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు. హర్షవర్ధన్ మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతిని వ్యక్తం చేశారు. కవ్వంపల్లి సత్యనారాయణ వెంట వెలిచాల రాజేందర్ రావుతోపాటు పార్టీ నాయకులు బండారి రమేష్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి, మేడి అంజయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీధర్ బాబుకి అరుదైన గౌరవం లభించడం పట్ల హర్షం

**- వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్...**





**కరీంనగర్,ఆగస్టు14(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఐఏ జాబితాలో మంత్రి శ్రీదర్ బాబుకి అరుదైన గౌరవం దక్కడం పట్ల మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన జాబితాలో శ్రీధర్ బాబు పేరు ఏడవ స్థానంలో ఉందని భారత్ ను ఐఏ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వారికి ఇందులో చోటు కల్పించారని తాజోద్దీన్ పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులు కోలుకూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

**- పాల్గొన్న సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి.**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**79వ స్వతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్గర్ తిరంగా కార్యక్రమం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు,గురువారం సంగారెడ్డి జిల్లా రథసారథి శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మార్గదర్శకంలో, కోలుకూరు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు అసెంబ్లీ, పటాన్చెరు పట్టణంలో, జిల్లా యువ మోర్చా శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర, జిల్లా నాయకులు, అలాగే భారీ సంఖ్యలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి, పూలమాలలు సమర్పించారు.


## జన్మదిన వేడుకలు



**చిట్యాల, ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి జన్మదిన వేడుకలను చిట్యాల మండలం యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఘనంగా నిర్వహించడం జరిగింది. తిరుపతన్న కేక్ కట్ చేయుట అనంతరం శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ,మండల నాయకులందరూ తిరుపతన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య , యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , చిట్యాల టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య ,సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి ,శనిగరపు మొగిలి , గుర్రపు అశోక్ ,గుర్రపు నర్సయ్య ,మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్, బుర్ర మల్లేష్, యువజన నాయకులు బొమ్మ కిరణ్ గౌడ్ ,అందుకుల రాజు ,గోల్కొండ నాగరాజ్ ,కాంచు శ్రీకాంత్ ముష్క నాగరాజ్ ,మహేష్ ,నీలేష్ ,అశోక్ రమణ ,రాజు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా కోల రమేష్ నియామకం...

**• నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్..**



**కరీంనగర్,ఆగస్టు14(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని మారుతీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోల రమేష్ ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ నేడు నియామక పత్రాన్ని కోల రమేష్ కు అందజేయడం జరిగింది. 2023 లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోల రమేష్ నాటి నుండి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీసుకున్న నిర్ణయం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం పట్ల అభినందిస్తూ కోల రమేష్ కు బీసీ సెల్ కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని పులి ఆంజనేయులు గౌడ్ తెలిపినారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి, పదవి ఇచ్చిన డిసిసి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కి మరియు సీనియర్ కాంగ్రెస్ నేతలందరికీ కోల రమేష్ కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఈషా గ్రామోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆటలు సామరస్యాన్ని, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామోత్సవం వేడుకకు సంబంధించిన వాల్‌పోస్టరును సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈశా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటల ద్వారా వినోదంతోపాటు,అంతరించిపోతున్న సంప్రదాయ కళల పునరుద్ధరణే లక్ష్యంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించడానికి ఈనెల 23 తేదీన సంగారెడ్డి అంబేద్కర్ మైనదానంలో పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు.14 సంవత్సరాలు పురుషులకు ,13 - 21 పైబడి ఉన్న మహిళలు అర్హులని తెలిపారు.గెలుపొందిన వారికి నగదును అందజేయనున్నారు

## మానకొండూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన సీడ్స్‌మెన్ అసోసియేషన్...



**హైదరాబాద్,ఆగస్టు14(పీసీడబ్ల్యూ న్యూస్):** సెప్టెంబర్ మాసంలో నిర్వహించనున్న సీడ్స్‌మెన్ అసోసియేషన్ యొక్క 30వ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించుటకు నేడు మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు నేడు జూబ్లీహిల్స్ లోని నివాస గృహంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం జరిగింది, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఆహ్వానాన్ని మన్నించి హాజరు అగుటకు సంసిద్ధతను తెలియచేసారు. ఈ కార్యక్రమము లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎన్ వి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్ రమేష్ రెడ్డి,కార్యదర్శి ఎ. రఘు వాసు, కోశాధికారి వి శ్రీనివాస్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి మరియు డైరెక్టర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**• విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి.ఆగస్టు 14:(పిసిడబ్ల్యూ న్యూస్):**విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. టి.ఎస్.ఎం.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు.అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీ.జి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి.ఈ.ఈ.అశోక్ కుమార్, టీ.ఎస్.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ,ఏ.ఈ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో మహనీయుల విగ్రహాల శుద్ధి, తిరంగా ర్యాలీ...







**• ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు..**

**• ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి..**

**• బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర.**

**తిమ్మాపూర్,ఆగస్టు14(పీసీడబ్ల్యూ న్యూస్):** తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున రామకృష్ణ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుమాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించుకొని, ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సూచన మేరకు ప్రజలతో కలిసి తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు.ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ విజయం దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.యావత్ ప్రపంచమే సింధూర్ ఆపరేషన్, భారత్ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే ఆపరేషన్ సింధూర్ పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఆగస్టు 15న ఆ దిశగా కార్యక్రమాలను చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ప్రోగ్రాములు చేపట్టాలని సూచించిన నేపథ్యంలో ఆగస్టు 15 న నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ చింతం లక్ష్మణ్ కామెర వెంకటేష్ భూత్ అధ్యక్షుడు కోతి రాజు పల్లె శ్రీనివాస్ రెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రోగ్రాం అనంతరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పర్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జరిగింది. ఇంటిపై, వాణిజ్య సముదాయ భవనంపై జాతీయ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున అలుగునూరులోని శ్రీ వెంకటేశ్వర కాలనీ గల నివాస గృహంపై, రామకృష్ణ కాలనీ , సుభాష్ నగర్ లో గల వాణిజ్య సముదాయ భవనంపై బొంతల కళ్యాణ్ చంద్ర జాతీయ జెండా ఎగరవేశారు.



# గూడెం వంశపు యువరాజు ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**● పాల్గొన్న యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ పట్లోల్ల ఆదిత్య రెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు, కీ.శే. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి హాజరై, రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ, రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే అమూల్యమైన మానవతా సేవ. ఒకరికి ఇచ్చిన రక్తపు బొట్టు, మరొకరి ప్రాణానికి ఆశ కాంతి అవుతుంది. ఈ రోజు విష్ణువర్ధన్ రెడ్డి స్మృతికి నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ఆయన ప్రజాసేవా తపనకు ప్రతీక. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.తదనంతరం అల్విన్ కాలనీలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించి, అందరితో స్నేహపూర్వకంగా మెలిగారు. విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ, ఆయన ప్రజల కోసం చూపిన నిస్వార్థమైన కృషి, సామాజిక సేవ పట్ల ఉన్న అంకితభావం ఎప్పటికీ మరువలేనివి అని కొనియాడారు.

# ఇంద్రేశం రోడ్లు గుంతలమయం.. పట్టించుకోని అధికార యంత్రాంగం.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఎం పటాన్చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పటాన్చెరు నుండి ఇంద్రేశం వెళ్లే దౌల్తాబాద్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించాలని రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పటాన్చెరు తాసిల్దార్ కి మెమోరండం అందజేశారు. సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇంద్రేశం ప్రాంతంలో అనేక గుంతలు ఏర్పడి ప్రయాణం చేయలేని పరిస్థితుల్లో ప్రయాణికులు ఉన్నారని అన్నారు. ఈ ప్రాంతం మీదుగా భారీ నుండి అతి భారీ వాహనాలు ప్రయాణం సాగిస్తున్నాయని అన్నారు. స్టోన్ క్రషర్లు,అరబిందో,తత్వ వెంచర్లకు పెద్ద ఎత్తున మెటీరియల్ సప్లై చేస్తున్నాయని అన్నారు. దీనివలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని అన్నారు. కాలనీలో అపార్ట్మెంట్ లతో అభివృద్ధి చెందుతున్న జిల్లా అధికార యంత్రాంగము ఎందుకు మౌలిక సదుపాయాలను కల్పించడం లేదని ప్రశ్నించారు.అందుకోసం పటాన్చెరు నుంచి ఇంద్రేశం మీదుగా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్రేశం ప్రాంతం రోజురోజుకు అనేక కాలనీలుఏర్పడ్డాయి. వాటిలో సిటిజన్, సాయి కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, మహదేవపురం రాయల్ కాలనీలో పిఎన్ఆర్ టౌన్ షిప్ ఇంద్రేశం, అయినవోలు, పెద్ద చిన్న కంజర్ల అనేక ప్రాంతాలకు ఈ రోడ్డు నుండి ప్రయాణం చేస్తున్న పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ప్రయాణం చేయడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ద్విచక్ర,త్రీ చక్ర,షట్ చక్ర వాహనాలు తిరుగుతున్న ఇందులో ప్రయాణించే ప్రయాణికులు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు అందుకోసం పటాన్చెరు నుంచి ఇంద్రేశం మీదుగా వెళ్లే దౌల్తాబాద్ ఆర్ఎంబి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వెంటనే రోడ్డును విస్తరింప చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అందుకోసం నేడు తలపెట్టిన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు తెలిపారు. 16వ తేదీన శనివారం జరిగే నిరవధిక నిరాహార దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు మేధావి వర్గం పాల్గొనాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్యాంబాబు మూర్తి ఇతరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు వరం సిఎమ్ఆర్ఎఫ్: ఎమ్మెల్యే గూడెం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

# వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను పెంచాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్

**● తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ భేటీ.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో MRPS అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, సంగారెడ్డి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి నేతృత్వంలో విజయవాడలో సమావేశం కావడం జరిగింది.ఈ సందర్భంగా వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ల పెంపు, ఇతర డిమాండ్ల పరిష్కారం గురించి మంద కృష్ణ మాదిగ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగులకు ఆరువేల రూపాయలు (6000) పెన్షన్, అలాగే వృద్ధులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులకు పెన్షన్ రూ నాలుగు వేలు (4000), పూర్తి కండరాల క్షీణత కలిగిన వాళ్లకి రూ 15000 పెన్షన్ ఇస్తున్న విషయాన్ని మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు నేటికీ పెన్షన్ పెంచలేదని విషయాన్ని గుర్తు చేశారు.తక్షణమే తెలంగాణలో వికలాంగులకు రూ 6000, వృద్ధులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ 4000 అలాగే పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 ప్రభుత్వం ఇచ్చేలా చూడాలని కోరారు.ఈ విషయమై చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇప్పించాలని వికలాంగులు, చేయూత పెన్షన్ దారులను వెంటబెట్టుకొని వచ్చి కలుస్తామని మంద కృష్ణ మాదిగ తెలిపారు.అలాగే సెప్టెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు రావాలని మహేష్ కుమార్ గౌడ్ ని మందకృష్ణ మాదిగ ఆహ్వానించారు.

# సుమిత్రానంద్ తానోబ.... తానో అబల



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రముఖ వ్యక్తి, ఆమె మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త, పర్యావరణవాది, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) సభ్యురాలిగా పనిచేసిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందింది.**ప్రారంభ జీవిత నేపథ్యం.** సుమిత్రా ఆనంద్ తనోబా పాత మెదక్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో జన్మించింది. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో, ఆమె క్రమశిక్షణతో కూడిన గ్రామీణ వాతావరణంలో పెరిగింది,ఇది ఆమెను ప్రజాసేవ,సామాజిక కారణాల పట్ల అంకితం చేసింది.**ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా వృత్తి.** సుమిత్రా ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేసింది. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్‌లో ఉపాధ్యక్షురాలిగా ఉంది. ఆమె ఉపాధ్యాయులను సమీకరించి, వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలను నడిపింది. **సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలు.** సుమిత్రా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంది, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ వంటి కార్యక్రమాలలో భాగం అయింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమె తన ప్రసంగాలు, పాటల ద్వారా అవగాహన కల్పించింది. ఆమె తెలంగాణ భాషా వేదికను స్థాపించి, తెలంగాణ మాండలికం, సంస్కృతిని సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి కృషి చేసింది. అలాగే, తెలంగాణ రచయితల ఫోరమ్‌లో చురుకుగా పాల్గొంది. అనక్షరాస్యత, బాల్య వివాహాలు, మద్యపానం వంటి సామాజిక సమస్యలపై కూడా ఆమె పోరాడింది. **పర్యావరణ పరిరక్షణకు కృషి.** సుమిత్రా ఆనంద్ పర్యావరణవాదిగా, గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని, తెలంగాణను పచ్చగా మార్చడానికి కృషి చేసింది. ఆమెను "హరిత బంధు" అని కూడా పిలుస్తారు. **TSPSCలో పాత్ర.** సుమిత్రాను 2021 మే 19న భారత్ రాష్ట్ర సమితి ( ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలో TSPSC సభ్యురాలిగా నియమి ంచింది, ఆమె తెలంగాణ ఉద్యమంలో చేసిన కృషికి గుర్తింపుగా ఆమె ఆరేళ్ల పదవీకాలంలో రెండున్నర సంవత్సరాలు పనిచేసి, 2024 జనవరి 12న వ్యక్తిగత కారణాలు, TSPSC చుట్టూ ఉన్న వివాదాలు, ముఖ్యంగా పేపర్ లీక్ ఆరోపణలు, సంస్థాగత లోపాలపై విచారం వ్యక్తం చేస్తూ రాజీనామా చేసింది. ఆమె తన రాజీనామాలో తాను లేదా ఇతర సభ్యులు ఈ సమస్యల్లో పాల్గొనలేదని, కానీ కమిషన్ ప్రతిష్టకు భంగం కలిగిందని పేర్కొంది.ఆమె రాజీనామా,చైర్మన్ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి,సభ్యులు బండి లింగా రెడ్డి, ఆర్.సత్యనారాయణ,కరం రవీందర్ రెడ్డి రాజీనామాల తర్వాత వచ్చింది, ప్రభుత్వ మార్పు తర్వాత కమిషన్ సంస్కరణల కోసం ఒత్తిడి మధ్య రాజీనామా చేశారు.**రాజకీయ సంబంధం.** సుమిత్రా ఆనంద్ BRSతో సంబంధం కలిగి ఉంది. BRS మహిళా నాయకురాలిగా పిలవబడింది. ఆమె KCRకు మద్దతు ఇచ్చింది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం వంటి రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు చేసింది. **వివాదాలు.**సుమిత్రా, ఇతర ఐదుగురు TSPSC సభ్యుల నియామకాలను 2021లో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ. వినాయక్ రెడ్డి పిల్ ద్వారా సవాలు చేశారు, వారికి అవసరమైన అర్హతలు లేదా సివిల్ సర్వీస్ అనుభవం లేదని ఆరోపించారు. తెలంగాణ హైకోర్టు 2022 డిసెంబర్‌లో ఈ విషయంపై తీర్పును రిజర్వ్ చేసింది, కానీ అందుబాటులో ఉన్న సమాచారంలో తుది ఫలితం పేర్కొనబడలేదు. సుమిత్రా ఆనంద్ తనోబా తెలంగాణలో విద్య, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, పర్యావరణ కార్యకలా పాలు, TSPSCలో స్వల్పకాల సేవల ద్వారా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. సంస్థాగత వివాదాలు, ప్రభుత్వ మార్పు కారణంగా ఆమె TSPSC నుండి రాజీనామా చేసింది, ఇది ప్రజా విశ్వాసాన్ని కాపాడాలనే ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 8 మంది లబ్ధిదారులకు 2,25,000 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు వారిలో చిన్న హైదరాబాద్ కి చెందిన శారు బాయి మేఘవత్ కి రూపాయలు 21,000,గడి వీదికి చెందిన రైనగారి రాజ రత్నంకి రూపాయలు 12,000, పాండు రంగా స్ట్రీట్ కి చెందిన అమీనా సుల్తానాకి రూపాయలు.12,000,రంజోల్ కి చెందిన మోషప్పకి రూపాయలు.60,000, బ్యాగారి స్వప్నకి రూపాయలు.30,000, రచ్చన్నపేట్ కి చెందిన తర్లపల్లి ధనలక్ష్మి కి రూపాయలు 39,000,కమలాకర్ కి రూపాయలు 18,000,రాం నగర్ కి చెందిన దశరథ్ కి రూపాయలు 33,000 విలువగల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజీమ్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మొహియుద్దీన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,సత్యం, బరూర్ దత్తాత్రి,గణేష్,చంద్రయ్య ,దీపక్ ,అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావుకి,బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారిని హత్య చేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ గుండాలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలంలో ఈరోజు సాయంత్రం పలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసి స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ పై కర్రలు ఇనుప రాడ్లతో వారి కారు పైకి సుమారు 50 మంది కాంగ్రెస్ గుండా లు ఒకేసారి ఎగబడి మాజీ ఎమ్మెల్యేని,మాజీ ఎంపీపీని హత్య చేసే ప్రయత్నం చేశారు. బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా నారాయణఖేడ్ నియోజకవర్గం, శంకరంపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ పైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పైన పెరుగుతున్న ఆదరణను సహించలేక వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు. మాకు వ్యక్తిగత దాడులకు దిగడం చేతకాక కాదు మా కార్యకర్తలు మేము నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియు తంగా ఉండాలని కోరుకొని ఎలాంటి దాడులకు గొడవలకు పాలుపడటం లేదు.దాని అలుసుగా భావించి మీరు అభివృద్ధి చేయడం చేతగాక మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక.మేము ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ మీకంటే ఎక్కువగా వారికి సేవలు చేస్తున్న దాన్ని, మిమ్మల్ని అనుక్షణం ప్రశ్నిస్తూ మీ దుర్మార్గాలను ఎండగడుతున్న దానిని జీర్ణించుకోలేక మాపై వ్యక్తిగత భౌతిక దాడులకు దిగడం సరికాదని హెచ్చరిస్తున్నాము.మేము గాని మా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాని వ్యక్తిగత దాడులకు దిగితే బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఏ ఒక్కరు కూడా మీ ఊర్లలో నీ గల్లీలో తిరగలేరని హెచ్చరిస్తున్నాము తస్మాత్ జాగ్రత్త.మీకు దమ్ముంటే మీకు శాతనైతే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించండి అంతేగాని మాజీ ఎమ్మెల్యే గారి పైన వ్యక్తిగతంగా దాడులకు దిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.అలాగే ఈరోజు పోలీస్ వారు సమయానికి చేరుకోకపోతే మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ప్రాణాలతో బయటపడి వారు కాదు దీనికి ప్రత్యక్ష సాక్షులు అక్కడున్న పోలీసులు కాబట్టి పోలీసు వారు ఈ చర్యను ప్రత్యక్షంగా చూశారు కాబట్టి చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# ఘనంగా భారత స్వాంతంత్ర్య దినోత్సవం వేడుకలు

**● స్వాంతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లను పరిచిలించిన (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు14 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం జిల్లా (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ పట్టణం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగనున్న 79,వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు అందుకు తగిన విధంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అతిథులకు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేడుకలకు హాజరయ్యే స్వాంతంత్ర్య సమరయోధులకు, అతిధులు, ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సమకూర్చాలని, వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించి స్టాల్స్ ను సిద్ధం చేయాలని, సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్కరు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డి.ఈ.ఓ డా. రవీందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి మరియన్న, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలోనే అత్యంత భయానకమైన చీకటి రోజు ఆగస్టు 14 ...

**● క్రూరత్వంతో, దారుణాలతో దేశ విభజన...విభజన గాయాన్ని ఏప్పటికీ మర్చిపోలేము... ● ప్రపంచ చరిత్రలోనే అతి హింసాత్మక, అర్ధరహిత విభజనతో మత ప్రాతిపదికన పాకిస్తాన్ అనే కొత్త దేశం ఏర్పడింది.. ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**







**కరీంనగర్,ఆగస్ట్14(పీసీడబ్ల్యూ న్యూస్):** 1947 ఆగస్టు 14 దేశ చరిత్రలో భయానికమైన, చీకటి రోజని దేశ విభజన గాయాన్ని ఏప్పటికీ మర్చి పోలేమని, బ్రిటిష్ వలస పాలకుల దుర్నీతి కారణంగా ప్రపంచంలోనే అతి పెద్ద హింసాత్మక, అర్థరహిత విభజనతో, క్రూరత్వంతో, దారుణాలతో మత ప్రాతిపదికన పాకిస్తాన్ అనే కొత్త దేశం ఏర్పడిందని, విభజన వల్ల జరిగిన హింస కారణంగా లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని , ఎంతోమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణాలు కోల్పోయారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆగస్టు 14 విభజన గాయాల స్మృతి దినంను పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుండి బస్టాండ్ వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి ఏటా ఆగస్టు 14న విభజన గాయాల సంస్మరణ దినం నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా విభజన సమయంలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారని, ఎన్నో త్యాగాలు చేశారని వారందరిని గుర్తు చేసుకుంటూ 14న విభజన సంస్మరణ దినం జరుపుకుంటున్నామన్నారు. మతపరంగా విభజన కోరిన ముస్లింలు పాకిస్తాన్ స్వాతంత్ర దినోత్సవాన్ని ఆగస్టు14న పాటిస్తున్నారన్నారు. శవాల విషాదాల పునాదిగా జరిగిన విభజన దేశ చరిత్రలో ఓ చీకటి రోజేనన్నారు.1947 ఆగస్టు15 అర్ధరాత్రి లభించిన భారత స్వాతంత్రానికి సంబరాలు చేసుకోవాలో విభజన విష వలలో చిక్కిన అమాయక ప్రాణాలను చూసి దుఃఖించాలో తెలియని దుస్థితన్నారు. ప్రధానంగా దశాబ్దాల పాటు బ్రిటిష్ విదేశీ పాలనలో సర్వం కోల్పోయిన జాతిని మేల్కొని స్వాతంత్రం సాధించుకోవడం చారిత్రకమేనన్నారు. స్వరాజ్యం మాత్రం రక్తపుటడుగుల మీదనే వచ్చిందనేది సత్యమని, స్వాతంత్రం, దేశ విభజన రెండు ఏకకాలంలో జరిగాయని, విభజించి విచ్ఛిన్నం చేయాలనే తూర్పుదితో అఖండ భారతాన్ని అశాస్త్రీయంగా భారత్, పాకిస్తాన్ గా విడగొట్టారని తెలిపారు. 1947 లో జరిగిన మన దేశ విభజన ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద హింసాత్మక, రక్తం ప్రవహించిన అర్థరహిత విభజనగా నిలిచిపోయిందన్నారు. మనం స్వాతంత్రం జరుపుకుంటున్నప్పటికీ భారతీయులందరి హృదయాల్లో ఇప్పటికీ గుచ్చుతున్న విభజన బాధను మనం మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వై.సునీల్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు బత్తుల లక్ష్మినారాణ మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రంగు బస్కరచారి జిల్లా కార్యదర్శి లు సియెచ్ నర్సింహరాజు జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ రాపర్తి ప్రసాద్ బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ మహిళా మొర్చ అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ ఓ బి సి మోర్చదులం కళ్యాణ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య నాంపల్లి శ్రీనివాస్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ బత్తిని నరేష్ మొగిలి మహేష్ మేదిషెట్టి సంతోష్ తిప్పర్తి నికేశ్ బామండ్ల అనీల్ తుర్పటి రాజు కుంట తిరుపతి బ%శీ%దారు గాయత్రి అవుదుర్తి శ్రీనివాస జాడి బల్ రెడ్డి కార్పొరేటర్ పవన్ కుమార్ కొలకాని శ్రీనివాస్ గుజ్జ శ్రీనివాస్ అదిచేర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ లష్కర్ సింగారం లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎంత మందిని పరీక్షించారు, ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను కలెక్టర్ వైద్యాధికారి డాక్టర్ హైదర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ- ఔషదీ పోర్టల్ లో నమోదు చేసిన మందుల వివరాలను సెంట్రల్ మెడికల్ స్టోర్ నుంచి అందుకున్న మందుల వివరాలను, ఇష్యూ చేసిన వివరాలను అలాగే స్టోర్ లో నిల్వ ఉన్న మందులను పరిశీలించారు. టీబీ ముక్త్ అభియాన్ లో ఎంత మందిని పరీక్షించారు ఏ ఏ హై రిస్క్ గ్రూపుల వారిని పరీక్షించారు, వారి వివరాలను నమోదు చేసిన గర్భిణీ ల వివరాలు, ఎన్ సి డి లో బిపీ, షుగర్ నిర్ధారణ, మందుల పంపిణీ ఫాలో అప్ వివరాలను పరిశీలించారు. టీబీ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలని వైద్యాధికారి, వైద్యులకు సూచించారు. నమోదైన గర్భిణీ స్త్రీలకు ఏ సేవలు అందిస్తున్నారు అలాగే ప్రసవానంతర సేవలను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫీవర్ సర్వే నిర్వహించాలని, డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలకు భాగస్వాములను చేస్తూ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హైదర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు చోరు - గద్ది చోడ్....

ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ-వరంగల్ డీసీసీ ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ..

పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ వరకు కాంగ్రెస్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఓట్ల చోరీకి పాల్పడుతున్న ఎలక్షన్ కమిషన్...

దేశ ఎన్నికల సంఘం, బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ, దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోంది...

ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ, అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత...

ఓటును చోరీ చేసి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్







**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఓట్ల చోరీకి పాల్పడుతున్న ఎలక్షన్ కమిషన్, బిజెపి పార్టీల వైఖరికి నిరసనగా ఏఐసిసి ఆదేశాలు, టిపిసిసి పిలుపు మేరకు ఎలక్షన్ కమిషన్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా గురువారం హన్మకొండ పెట్రోల్ పంపు గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీ లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాజీ టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్.**అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...**రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశ వ్యాప్తంగా ప్రజలకు తెలియ జేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. దేశ ఎన్నికల సంఘం, బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ, దొంగ ఓట్లు సృష్టించి ప్రజా స్వామ్యాన్ని దెబ్బ తీస్తోందని ఆరోపిస్తూ, పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ "ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి దేశ స్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలి" అని పిలుపునిచ్చారు అన్నారు.భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ, అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశ స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలని అన్నారు.**అనంతరం జిల్లా యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ మాట్లాడుతూ:-...** రాహుల్ గాంధీ పోరాటం దేశ ప్రజల హక్కును కాపాడటం కోసం ఓటు హక్కు హరించిన బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఈసీ బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో పని చేసింది. డూప్లికేట్ ఓట్లను సృష్టించి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని రాహుల్ గాంధీ నిరూపించారు. ప్రశ్నించే గళాలను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయడం హేయమైన చర్య. ప్రజలు ఇప్పటికైనా వివేకులై ప్రశ్నించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు పులి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల కోతలు

**● ఉద్యోగ అనిశ్చితిని ప్రభుత్వం వెంటనే సవరణ చేసి క్యాడర్ ఫిక్సేషన్ చేయాలి**

**హన్మకొండ ఆగస్టు 14(పిసిడబ్ల్యు న్యూస్):** నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగులు జీతాలు తగ్గించడం మరియు వారి ఉద్యోగ స్థితి, అనిశ్చితిపై ఆందోళనలు లేవనెత్తారు.అనేక మంది ఉద్యోగులు తమ వేతనాలను నోటీసు లేకుండా తగ్గించారని మరియు అధికారిక రికార్డులలో వారి హోదా "కాంట్రాక్ట్" నుండి "ఔట్సోర్సింగ్" కు మారిందని ఆరోపించారు.ఎన్ హెచ్ ఎం లో కొన్ని విభాగాలలో వేతనాలు తగ్గించిన వారి వివరాలు ఉదాహరణకు: న్యూట్రిషన్ కౌన్సిలర్ 2025 జూన్ లో వారి జీతం రూపాయలు 26,000 నెలకు వచ్చేది ఇప్పుడు కొత్త జీవోలో 22,500 కు తగ్గిందని, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లో సైకాలజిస్ట్ 2025 జూన్ నెల వేతనం 26000 ఇప్పుడు తగ్గించిన వేతనం 22000 ఆర్థిక శాఖ జారీ చేసిన 60 జీ. ఓ. కారణమని పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల మధ్య ఖర్చు-భాగస్వామ్య నమూనా కింద నియమించారు. తెలంగాణ రాష్ట్రంలో అంతటా దాదాపు 17541 మంది ఉన్నారు, వారికి ప్రభుత్వ ఆరోగ్య కార్డులు వంటి ప్రాథమిక ప్రయోజనాలు కూడా లేవు. 2025 జూలై 17 న జారీ చేసిన జీ. ఓ నంబర్ 1195 కాంట్రాక్ట్ లో పని చేస్తున్న సిబ్బందిని ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా తిరిగి వర్గీకరించి ఉద్యోగ అభద్రతను పెంచిందని ఉద్యోగుల బాధను మరింత పెంచింది. "మేము కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించ బడ్డాము కానీ ఇప్పుడు ఔట్ సోర్సింగ్ కార్మికులుగా జాబితా చేయబడినది" రాష్ట్ర అంతట ఉద్యోగులు అందరూ మొర పెట్టుకుంటున్నారు.గతంలో, కమిషనర్ స్థాయిలో జీతాలు పంపిణీ చేయబడ్డాయి. కొత్త ఎస్.ఎన్. ఏ- స్పర్శ వ్యవస్థ కింద, చెల్లింపులు జిల్లాల ద్వారా మళ్ళించ బడతాయి. రాష్ట్రం 40% నిధులను అందిస్తుంది, ఆ తర్వాత కేంద్రం మిగిలిన 60% విడుదల చేస్తుంది.2018లో, జి.ఓ నంబర్ 510 ఉద్యోగులను స్లాబ్లుగా వర్గీకరించడం ద్వారా సవరించిన జీతాలు డిసెంబర్ 2021లో జారీ చేయబడిన జి. ఓ నంబర్ 730, 30% వరకు మరింత పెంపుదల ప్రతిపాదించింది, కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 5 పర్సెంట్ కేంద్రం ఇస్తున్న రాష్ట్రం ఇవ్వడం లేదు. గతంలో ఇచ్చేది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం కానీ అమలు అస్పష్టంగానే ఉందని ఉద్యోగులు వాపోతున్నారు. ఎవరికైతే 510 జీవోలో నష్టం జరిగిన ఉద్యోగులు ఉన్నారో వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో హర్ఘర్ తిరంగా ర్యాలీ

**● బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, రానా ప్రతాప్ రెడ్డి**






**నర్సంపేట, ఆగస్టు 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ సూచన మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో తిరంగ యాత్ర అమరవీరుల స్థూపం నుండి పాఖాల్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డా ,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జాతీయ త్రివర్ణ పతకా జెండాలతో యువ మోర్చా నాయకులతో కలసి తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ప్రతి పౌరుడు భారత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,నర్సంపేట నియోజకవర్గ మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ఆహ్వానం పత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త మెట్టు

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో జరగబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ధర్మకర్త, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.ఈ నెల 16వ తేదీ శనివారం నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ధర్మకర్త, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే కృష్ణాష్టమిఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డిని ఈ రోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆలయ కమిటీ, అన్నదాన కమిటీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది.

# తెలంగాణ జాగృతి అనుబంధ విభాగాలు, జిల్లా అధ్యక్షుల నియామకం

**• పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు అధిక ప్రాధాన్యత • నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,ఆగస్టు 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా పలు అనుబంధ విభాగాలకు అధ్యక్షులతో పాటు 11 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. నూతన బాధ్యులు సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. తెలంగాణ జాగృతి ఏర్పాటు నుంచి సంస్థాగత పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నియామకాల్లోనూ ఆయా కులాలతో పాటు మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. 11 జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తే వారిలో ఐదుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ ఉన్నారని తెలిపారు. అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల నియామకాల్లోనూ సామాజిక న్యాయం పాటించామని పేర్కొన్నారు. **వివిధ విభాగాలకు నూతన భాధ్యులు ఆర్గనైజింగ్ సెక్రెటరీ :** దూగుంట్ల నరేష్ ప్రజాపతి అధికార ప్రతినిధి: నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆదివాసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇత్తరి మారయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంతోష్ ముదిరాజ్ తెలంగాణ జాగృతి ఎంబీసీ , సంచార జాతుల విభాగం రాచమల్ల బాలక్రిష్ణ ,సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎల్. వెంకటేష్,తెలంగాణ జాగృతి మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేక లలిత యాదవ్ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల జితేందర్ ప్రజాపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలె నిషా లెనిన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుకుంట్ల నవీన్ గౌడ్, హైదరాబాద్ జిల్లా విద్యార్థి అధ్యక్షులు గుమ్మడి క్రాంతి కుమార్, నిజాం కాలేజ్ అధ్యక్షులు వల్లకొండ అజయ్ రెడ్డి, సాహిత్య జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కాంచనపల్లి గోవర్ధన్ రాజు రైతు జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మంథని నవీన్ రెడ్డి, తెలంగాణ జాగృతి ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శశిధర్ గుండెబోయిన,రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ బ్రహ్మాండభేరి, తెలంగాణ జాగృతి మైనారిటీ ముస్లీం విభాగం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా,తెలంగాణ జాగృతి మైనారిటీ క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి. డేవిడ్, ఆటో జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సలీం, **వివిధ**




**జిల్లాల తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు:** కామారెడ్డి జిల్లా: ఎదురుగట్ల సంపత్ గౌడ్యాదాద్రి భువనగిరి జిల్లా: చందుపట్ల సుజీత్ రావు జగిత్యాల జిల్లా : చెర్లపల్లి అమర్ దీప్ గౌడ్నిర్మల్ జిల్లా: భూక్యా జానూ బాయికుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా : వినోద్ మేడ్చల్ మల్కాజ్ గిరి : రామిడి వెంకట్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా : దారమోని గణేష్నారాయణపేట జిల్లా : గవినోళ్ల శ్రీనివాస్ సూర్యపేట జిల్లా: ఎస్. క్రిష్ణవేణి హన్మకొండ జిల్లా : పర్లపల్లి శ్రీశైలంభూపాలపల్లి జిల్లా : మాడ హరీశ్ రెడ్డి ని నియమించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన మాస్ క్యాండిల్ ర్యాలీ..












**కరీంనగర్ టౌన్ ఆగస్టు 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడి ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఇండియా కూటమి నేత దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించడంతో పాటు దేశ వ్యాప్తంగా నిర్వహించదలిచిన మూడు దశల ఉద్యమంలో భాగంగా నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ నుండి బస్టాండ్ వరకు మాస్ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు తో పాటు పలువురు నేతలు హాజరైనారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. బీజేపీ ఈసీ కుమ్మక్కు అయ్యి దేశంలో ఓటు చోరీకి పాల్పడ్డారని, ఈ విషయాన్ని మా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు ఆధారాలతో బయటపెట్టి దేశం కళ్ళు తెరిపించారని, ఒకే ఇంట్లో దాదాపు 100 పైగా ఓట్లు నమోదు చేయడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఒకే వ్యక్తి ఐదు పోలింగ్ బూత్ లలో వేరు వేరు పేర్లతో ఓటు వేయడం జరిగిందని, మరియు జీవించి ఉన్న ఓటర్లను మరణించినట్లుగా చూపిస్తూ ఓటు అవినీతికి పాల్పడి బిజెపి గద్దెనెక్కడం జరిగిందని హర్యానాలో ఒక గ్రామానికి సంబంధించి ఓట్ల లెక్కింపు విషయంలో నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా తమ ముందు ఓట్లు లెక్కించాలని రిజిస్ట్రార్ ను ఆదేశించగా ఈవీఎం లలో పోలైన ఓట్లు లెక్కించిన అనంతరం ఓడిపోయిన జయంతి గెలిచినట్లుగా స్పష్టమైందని ఈ విధంగా సర్పంచ్ స్థాయి నుండి ఈసీ ఎన్నికల అవినీతికి పాల్పడిందని, అదేవిధంగా హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎగ్జిట్ పోలీసు ఫలితాలు మరియు ప్రముఖ దినపత్రికలు ఘోషించినప్పటికీ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చెప్పినప్పటికీ అక్కడ తీర్పు తలకిందులు అయ్యింది, ఈ విధంగా బిజెపి ప్రభుత్వంలో ఎన్నికల సంఘం అవినీతికి పాల్పడుతున్న విషయాన్ని ప్రజలందరికీ వివరించాలని అందులో భాగంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడుతూ నెల రోజుల పాటు గడప గడప కు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడతామని, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 5 కోట్ల సంతకాల సేకరణ చేస్తామని, ఈనెల చివరి వారంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసి బిజెపి ఈసి ఓటు చోరీకి పాల్పడిన విషయంపై ప్రతీక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల వద్దకు తీసుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, నాయకులు వెలిచాల రాజేందర్రావు, ఒడితల ప్రణవ్ బాబు, ఊట్కూరు నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, పులి అంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్,బొబ్బిలి విక్టర్, వెన్న రాజ మల్లయ్య, కుంభాల రాజ్ కుమార్, కట్టే కోల ప్రభాకర్, చర్ల పద్మ, కల్వల రామచందర్, నేహాల్, మొరంపల్లి రమణారెడ్డి, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, పంజాల స్వామి గౌడ్, ఆకుల ప్రకాష్, హర్ష మల్లేశం, ఆకుల ఉదయ్, అజీమ్ మహమ్మద్, వంగల విద్యాసాగర్, కర్ర రాజశేఖర్, వెన్నం రజితా రెడ్డి, బండి శరణ్య గౌడ్, అబ్దుల్ రెహమాన్, కుర్ర పోచయ్య, కోడూరు రవీందర్ గౌడ్, అమీర్, నెల్లి నరేష్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దిండిగాల మధు,మాదాసు శ్రీనివాస్,చింతల కిషన్, బషీరుద్దీన్, ములకల కవిత, పడుశెట్టి భూమయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రాచకొండ చక్రధర్ రావు, రాచకొండ ప్రభాకర్, భూమా గౌడ్, యోనా , మేకల నరసయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గూడపు సారంగపాణి, సోహెల్, మూల జైపాల్, షబానా మహమ్మద్ హనీఫ్, దన్నా సింగ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, జొన్నల రమేష్, అస్తపురం తిరుమల, కూడలి దామోదర్, బాశెట్టి కిషన్, గండికోట సురేష్, అంజద్ సింగ్, హస్తపురం రమేష్, కామ్ పెల్లి కీర్తి కుమార్, శ్రీరాముల రమేష్, గంగుల దిలీప్, హసీనా, ఫిరోజ్, స్వప్నశ్రీ, ఆకుల నరసయ్య, మిరాజ్ డాన్, తోట ఆంజనేయులు, శిల్ప, కొలగాని అనిల్, అడప సాగర్, గడప శ్రీనివాస్, అసనుద్దీన్, ఇమ్రాన్, సిరికొండ శివప్రసాద్, కట్ల సతీష్, వసీం, సుంకరి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో బిజీబిజీగా ఎమ్మెల్యే

**దేవనకొండ, ఆగస్టు 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** పత్తికొండ నియోజకవర్గం లోని పలు వివాహ కార్యక్రమాల్లో పతికొండ ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ కుమార్ బిజీబిజీగా కనిపించారు. గురువారం పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కే .ఈ.శ్యామ్ కుమార్ పత్తికొండ సొసైటీ చైర్మన్ చందోలి రంగప్ప కుమార్తె వివాహం చక్రాల గ్రామంలో,సత్యనారాయణ శెట్టి (వెంకటేశ్వర ట్రేడర్స్) కుమారుని వివాహం పత్తికొండ రమ్య రిసార్ట్ లో, మేకల ఓబులప్ప కుమారుని వివాహం పెండేకల్లు గ్రామంలో, రంగడు వివాహం కోయిలకొండ గ్రామంలోవద్దే యాగంటి, కుమార్తె వివాహం ఎల్ బండ బ్రహ్మగూడ క్షేత్రం,తూర్పునాటి విష్ణువర్ధన్. కుమార్తె వివాహం రంగా ఫంక్షన్ హాల్ డోన్ లో,బి.ఎల్ల స్వామి కుమారుని వివాహం ఎస్ హెచ్ ఎర్రగుడి లో,కోసిగి రామాంజనేయులు గారి కుమారుని వివాహం రాతన గ్రామంలోఉప్పర వెంకటేశ్వర్లు కుమార్తె (ఐ న్యూస్ )రిసెప్షన్ పత్తికొండ టిటిడి కళ్యాణమండపం నందుపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడమైనది.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి


**- 79వ స్వాతంత్ర్య దినోత్సవశుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి ఆగస్టు 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్యపు సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరమూ నడచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరుల ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన మన భారత దేశం మహోజ్వలంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో వరుసగా నాల్గవ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుచుండడం హర్షదాయకమన్నారు. రాయచోటి పట్టణంలో తక్కువ కాలంలోనే పోలీసు పరేడ్ గ్రౌండ్,తదితర అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకుని, స్వాతంత్ర్య వేడుకలు చక్కగా నిర్వహించాలన్న తన కల కొనసాగుతుండడం చాలా సంతోషదాయక మన్నారు. స్వాతంత్ర్య ఫలాలుఅందరికీ దక్కి,సామాజిక పరంగానూ, విద్యాపరంగాను అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత జగన్ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో తీసుకు వచ్చిందన్నారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మద్యం విక్రయాలు నిషేధం

**- స్వాతంత్ర దినోత్సవ నాడు మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**గాలివీడు ఆగస్టు 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం గాలివీడు మండలంలో మద్యం విక్రయాలు నిషేధిస్తున్నట్లు ఎస్సై రామక్రిష్ణ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో మద్యం అమ్మకాలు విక్రయించరాద న్నారు. మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.....

**వరంగల్, ఆగస్టు 14 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేశం అంటే ఎనలేని ప్రేమ.. అభిమానం.. ఇప్పటికీ తన సొంత ఖర్చులతో స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా, లేదా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేస్తాడు.. ఎప్పుడూ తెల్లని దుస్తులతో సాదాసీదుగా ఉంటాడు,సైకిల్ అతని రథసారథి... ఇప్పటికి ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవడం తన అలవాటు..అతడే కాశిబుగ్గ ప్రాంతంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన 84 ఏళ్ల మహమ్మద్ అంకుస్.ఒకప్పుడు వరంగల్ లోని ఆజం జాహి మిల్స్ లో కార్మికుడు,భారతదేశానికి స్వాతంత్ర్యం రాకు ముందు పుట్టడంతో, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులతో 40 ఏళ్ల నుంచి కాలనీ వాసులతో ఘనంగా జెండా ఎగరవేసి స్వాతంత్రం దినోత్సవం వేడుకలను జరుపుకుంటాడు. నాటి నుంచి నేటి తరానికి కాలనీలో ఆదర్శంగా నిలుస్తూ తన దేశభక్తిని చాటుకుంటున్నాడు.







# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున -కథ కన్నా..కథనంతో సాగించిన తీరు అద్భుతం




రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృథా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్స్టలెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూ గిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.


# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# మృణాల్ కి కౌంటర్ ఇచ్చిన బ్యూటీ





మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీ ఇతర భాషల్లోనూ వరుస సినిమాలు చేయడం వల్ల బిజీ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్స్ ఎదుర్కొన్న మృణాల్ ఠాకూర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. సోషల్ మీడియాలో ఆమె రెగ్యులర్‌గా ఏదో ఒక కారణం వల్ల వివాదాస్పదం అవుతూనే ఉంటుంది. తాజాగా మృణాల్ ఠాకూర్ గతంలో చేసిన ఒక వ్యాఖ్య కారణంగా తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం మృణాల్ ఒక కార్యక్రమంలో భాగంగా అర్జత్ తనేజాతో మాట్లాడుతున్న సమయంలో కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో ఆమె బిపాసా ను బాడీ షేమింగ్ చేసింది. సొంత బ్రాండ్ ఉన్న సచిన్ కాబోయే కోడలు బాడీ షేమింగ్ వ్యాఖ్యలతో మృణాల్ వివాదాస్పదం ఆ సమయంలో మృణాల్ కి పెద్దగా ఫేమ్ లేదు, ఆ వ్యాఖ్యలను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే ఆమెకు ఫేమ్ వచ్చిందో, ఎప్పుడైతే ఆమె సినిమాలు జనాల్లోకి వస్తున్నాయో అప్పటి నుంచి బిపాసా గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు సైతం మళ్లీ వార్తల్లోకి రావడం మొదలు అయింది. జనాలు ఆమె యొక్క వ్యాఖ్యలను తిరిగి షేర్ చేయడం ద్వారా వివాదాస్పదం అయింది. ఒక అమ్మాయి అయ్యి ఉండి మరో అమ్మాయి గురించి అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. బిపాసా వంటి స్టార్ హీరోయిన్, ఆమె ఫిజిక్ ఎంతో మందికి ఆదర్శంగా ఉంటుంది. అలాంటి హీరోయిన్‌ను ఎలా మీరు బాడీ షేమింగ్ చేస్తారు అంటూ ట్రోల్స్ మొదలు అయ్యాయి. బిపాసా సోషల్ మీడియా పోస్ట్ వైరల్ మృణాల్ వ్యాఖ్యల గురించి ఇన్ని సంవత్సరాలు పట్టించుకోని బిపాసా ఎట్టకేలకు స్పందించింది. బాడీ షేమింగ్ గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా బిపాసా సోషల్ మీడియా ద్వారా స్పందించింది. బలమైన మహిళలు ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటారు, అందమైన స్త్రీలు మనం బలంగా ఉండాలి అనుకుంటారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్

ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా




ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్ధంలో కథలో భావోద్వేగ కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టస్టైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్సులు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.




# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'సలో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

